జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 22-1-2026 పేజీలు : 09

కరీంనగర్ బ్యూరో, జనవరి 21 : ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందే మునిసిపాలిటీల్లో ఆశావాహుల సందడి మొదలయ్యింది. ఎన్నికల బరిలో నిలవడానికి సిద్ధమైన వారిలో చాలా మంది వారం, పది రోజులుగా గల్లీగల్లీ తిరుగుతున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అప్యాయంగా పలుకరిస్తూ, వారిని ప్రసన్నం చేసుకోవడానికి యత్నిస్తున్నారు. మరి కొందరు కొంతకాలంగా వార్డుల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికే రిజర్వేషన్లు స్పష్టమైన నేపథ్యంలో ఎన్నికల్లో గెలుపునకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. మహిళలకు రిజర్వు అయిన స్థానాల్లో కుటుంబ సభ్యులను బరిలో దించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అందుకోసం ముందస్తుగానే ప్రచారం మొదలు పెట్టారు. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వెలవడినా, రంగంలోకి దిగేందుకు అవసరమైన డబ్బును సమీకరణలో నిమగ్నమయ్యారు. సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కోసం పొటోలు, వీడియోలను సిద్ధం చేసుకుంటున్నారు. విలీన గ్రామాల్లో పండుగకు వచ్చిన యువకులు, ప్రజలతో మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఓటు వేసేందుకు తప్పకుండా రావాలని మర్యాదలు చేశారు. షెడ్యూల్ వచ్చిన వెంటనే మళ్లీ వారిని కలిసేందుకు అవసరమైన సమాచారం, ఫోన్ నెంబర్లను సేకరించుకున్నారు. వార్డుల్లో వివిధ వర్గాలకు చెందిన సంఘాలు, కుల సంఘాలు, సంక్షేమ సంఘాలు, అభివృద్ధి సంఘాలు, కాలనీ సంఘాల వారీగా నాయకులు, సభ్యులను కలుస్తూ మద్దతు కూడగట్టుకునేందుకు యత్నిస్తున్నారు.





# ముందుచూపు

- మునిసిపాలిటీల్లో ఆశావహుల సందడి - షెడ్యూలు వెలువడక ముందే హడావిడి - సమస్యలపై ఆరా, పరిష్కారానికి యత్నం




## రోడ్డు ప్రమాద నివారణకు
## ప్రతి ఒక్కరూ సహకరించాలి

సీపీ అంబర్ కిషోర్ ఝూ సూచనలు

9 లో..

## వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

9 లో..



# రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో పారమిత విద్యార్థులకు పతకాలు



**కరీంనగర్ టౌన్, జనవరి 21( ప్రజాజ్యోతి):** ఖమ్మం జిల్లాలో జనవరి 16, 17, 18 తేదీల్లో రాష్ట్ర పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్--14 నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారు. ఎనిమిదవ తరగతి విద్యార్థి కె. రాజేష్ రజిత పతకం, ఏడవ తరగతి విద్యార్థిని డి. రుచిత కాంస్య పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరం



**కొనరావుపేట: జనవరి.21(ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరం అని ఉపసర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్ , అన్నారు కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన ఎనగంటి చందు లబ్ధిదారునికి 20 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కును బుధవారం రోజున లబ్ధిదారునికి అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ద్యావ శంకర్,నందగిరి అంజయ్య,అలిపిరి ఆనందం,ఎరెడ్డి శ్రీనివాస్ , ఎనగంటి రాములు, ఎనగంటి దేవరాజ్,శనిగరపు పర్శరాములు,యాదిరెడ్డి అజయ్, కరీం, మల్లేశం, అంజయ్య ,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ' లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల అందజేత



**జమ్మికుంట, జనవరి 21 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలం పాతర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కోడం రజిత గ్రామ సర్పంచ్ రమణారెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొదటి విడతలో 10 మందికి, మరో విడతలో 15 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందని పేర్కొన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్?కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీఎం వ్యాఖ్యలపై పోలీసులకు బి ఆర్ ఎస్ నేతల ఫిర్యాదు



**కరీంనగర్ టౌన్, జనవరి 21( ప్రజాజ్యోతి):** సి ఎం రేవంత్ రెడ్డి రౌడీషీటర్‌లా ప్రవర్తిస్తున్నారని కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బుధవారం బీఆరెస్ పార్టీ శ్రేణులతో కలిసి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఎం వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పొన్నం అనిల్ మాట్లాడుతూ ఇటీవల ఓ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాజీ సి ఎం కేసీఆర్‌ను దూషించడంతో పాటు బీఆర?స్ జెండా గద్దెలను కూల్చివేయాలని పిలుపునివ్వడం బాధ్యతారహితమని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రమాదం ఉందని అన్నారు. సీఎం వ్యాఖ్యలపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ త్వరలో డీజీపీకి కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ మైనారిటీ అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, ఆరే రవి గౌడ్, మాజీ కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్, బీఆరెస్వీ నాయకులు చుక్క శ్రీనివాస్, బొంకూరి మోహన్, సోమిరెడ్డి నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా 'ఖేల్ కి మస్త్' క్రీడోత్సవం



**కరీంనగర్ టౌన్, జనవరి 21( ప్రజాజ్యోతి):** స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన 'అల్ఫోర్స్ ఖేల్ కి మస్త్' క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడల ద్వారా విద్యార్థులు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడంతో పాటు మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు నూతనోత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు. భారతదేశంలో క్రీడారంగానికి విశేష ప్రాధాన్యత ఉందని, క్రీడల్లో రాణించి అనేక మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని పేర్కొన్నారు. పాఠశాల వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమాలను తల్లిదండ్రులు స్వాగతిస్తూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడిపల్లి సత్యంను కలిసిన మహమ్మద్ అజీమ్



**కరీంనగర్ టౌన్, జనవరి 21( ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ను వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అజీమ్, సమ్రీన్ సుల్తానాలు మర్యాదపూర్వకంగా కలసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ వాటిని జయప్రదం చేయడంలో కీలక పాత్ర పోషించిన తమకే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 45 వ డివిజన్ లో పోటీ కోసం టికెట్ కేటాయించాలని మేడిపల్లి సత్యాన్ని విన్నవించారు. పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# ఎన్‌సిసి క్యాడెట్‌లకు ప్రశంసా పత్రాలు



**కరీంనగర్ బ్యూరో, జనవరి 21 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలు, ఎన్నికల సమయంలో ట్రాఫిక్ విధుల్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించిన ఎన్‌సిసి క్యాడెట్ల సేవలను గుర్తించి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రశంసించారు. బుధవారం కమిషనరేట్ కేంద్రంలోని అగ్ర కన్వెన్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో క్యాడెట్‌లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ ఎన్నికల వంటి కీలక సమయాల్లో పోలీసు శాఖకు ఎన్‌సిసి క్యాడెట్లు అండగా నిలిచారని కొనియాడారు. క్యాడెట్‌లను సమన్వయం చేసిన ఎన్‌సిసి అధికారులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలు, ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఎన్‌సిసి సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీంరావు, ఎన్‌సిసి అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కేజీవీల్స్‌తో ట్రాక్టర్ పట్టివేత

**సుల్తానాబాద్, జనవరి 21 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల గ్రామ పరిధిలో కేజీవీల్స్‌తో రోడ్డుపై నడుపుతున్న ట్రాక్టర్‌ను ఎస్సై చంద్రకుమార్ పట్టుకున్నారు. రహదారులకు నష్టం, ప్రమాదాల ముప్పు కారణంగా ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ట్రాక్టర్ యజమానిపై తహసీల్దార్ భషీరుద్దీన్ రూ.5,000 జరిమానా విధించారు. భవిష్యత్తులో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.



## సీఎం కప్ క్రీడ పోటీలు



**గంగాధర, జనవరి 21(ప్రజా జ్యోతి):** గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో గంగాధర క్లస్టర్ స్థాయి క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ క్లస్టర్లో గంగాధర, లక్ష్మీదేవి పల్లి, మధురనగర్, మంగపేట గ్రామాలు ఉన్నాయి. ఈ క్రీడా పోటీలలో నాలుగు గ్రామాల యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కోకో, కబడ్డీ, వాలీబాల్ ఽ అథ్లెటిక్స్ విభాగాలలో క్రీడలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూప్రిండెంట్ కె.జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈనెల 23న సామూహిక అక్షరభ్యాసాలు




**చొప్పదండి, జనవరి 21(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తున్నట్లు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు తెలిపారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని 9 గంటల నుండి సామూహిక అక్షరాభ్యాసాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. అమ్మవారి సన్నిధానంలోనే ఈ అక్షరాభ్యాసాలను నిర్వహిస్తామని ఆలయ అర్చకులు చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అర్చకులు కోరారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకుని మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండ మురళి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రీనగర్ అయ్యప్ప ఆలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శివారాధనతో యముడిని జయించిన చిరంజీవి మార్కండేయుడి స్ఫూర్తితో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలు ఐక్యంగా సత్తా చాటాలని తెలిపారు.



## రాష్ట్రస్థాయి గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు జ్యోతి హై స్కూల్ విద్యార్థుల ఎంపిక




**జగిత్యాల టౌన్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన 8 మంది స్కౌట్స్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే రాష్ట్రస్థాయి గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని డైరెక్టర్ హరిచరణ్ రావు తెలిపారు. ఈ పరేడ్‌కు సంబంధించిన శిక్షణ, రిహార్సల్స్ జనవరి 21 నుంచి 25 వరకు జరుగుతాయని, జనవరి 26న రాష్ట్ర గవర్నర్ సమక్షంలో జరిగే ప్రధాన పరేడ్‌లో విద్యార్థులు ప్రదర్శన ఇస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొనిపాఠశాలప్రతిష్టనుపెంచాలనిఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సంఘ నాయకులు, పాఠశాల డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుల ఇబ్బందులకు చెక్-రోడ్డు మరమ్మత్తుల పనులు ప్రారంభం

**ముస్తాబాద్, జనవరి 21 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి కూడలి వద్ద ప్రధాన రహదారిపై గుంతల కారణంగా వాహనదారులకు ఇబ్బందులు తలెత్తడంతో నూతన పాలకవర్గం వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతుల పనులు ప్రారంభించింది. ప్రజల భద్రత, వాహనదారుల సౌకర్యం కోసం చేపట్టిన ఈ పనులతో ప్రమాదాల ముప్పు తగ్గనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ పాలకవర్గాన్ని అభినందించారు.



## 28వ వార్డులో బోర్‌వెల్ పనులు ప్రారంభం

**వేములవాడ, జనవరి 21 (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని 28వ వార్డులో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా బోర్‌వెల్ డ్రిల్లింగ్ పనులను బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ప్రారంభించారు. కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన రూ.2 లక్షల నిధులతో ఈ బోర్?వెల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్‌తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల స్థలాలను కబ్జా చేస్తే ఊరుకోం టీయూడబ్ల్యూజే-ఐజేయు




**కరీంనగర్ టౌన్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టులసంఘం(టీయూడబ్ల్యూజే-ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ హెచ్చరించారు. మల్కాపూర్ చింతకుంటలో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను కొందరు అక్రమంగా కబ్జా చేసినట్లు సమాచారం అందడంతో యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులతో కలిసి స్థలాలను పరిశీలించారు. స్థలాల హద్దు రాళ్లు తొలగించి కొత్తగా నాటినట్లు గుర్తించి కరీంనగర్ ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. కబ్జాకు గురైన స్థలంలో జర్నలిస్టులు నిరసన చేపట్టగా, రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకొని అక్రమంగా నాటిన హద్దు రాళ్లను తొలగించారు. పోలీసు అధికారులు కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 2023 అక్టోబర్ 8న అప్పటి మంత్రి గంగుల కమలాకర్ జర్నలిస్టులకు మల్కాపూర్ చింతకుంటలో నివేశన స్థలాలు కేటాయించారని, ప్రభుత్వ ఎన?సీ ఆలస్యం కావడం వల్లే కబ్జాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎన?సీ జారీ చేసి జర్నలిస్టుల భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి శుకూర్, ఏ శైలేందర్ రెడ్డి, డి జగన్మోహన్, ముత్తోజు శ్రీనివాస్ ఎన్ హరికృష్ణ ఐలేని సురేందర్ రెడ్డి, బిట్ల లక్ష్మ ణ్ రామ్మోహన్ శర్మ ఊరడి రవీందర్ పరంకుశం మనోహర్, కామారపు లక్ష్మణ్, పి శ్రీధర్. కిరణ్, మహేందర్ రెడ్డి, రామకృష్ణ శాంతారామ్ సత్యనారాయణ రంజిత్ పరిశరాములు మంద శ్రీనివాస్ పెద్దిరాజు ప్రశాంత్ ఎలబాక ప్రవీణ్ కిన్నెర కవి కుమార్ సురేందర్ గౌడ్ మోసిన్ సంజీవరెడ్డి అజ్గర్ హుస్సేన్ మాజీద్ హుస్సేన్ జనార్దన్ సిరాజ్ హుస్సేన్ మహేందర్ సయ్యద్ అతిపుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నపేట అభివృద్ధి పనులకు భూమి పూజ



**ఎల్లారెడ్డిపేట, జనవరి 21 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అంగన్వాడి భవనం, మురికి కాల్వ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లూరు బాపురెడ్డి, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**కోనేటి నాగరాణి**



**తిమ్మాపూర్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగరాణి పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ మహాసభలు ఈ నెల 25 నుంచి 28 వరకు హైదరాబాద్ ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరగనున్నాయని, 25న ఎన్టీఆర్ గార్డెన్స్?లో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. మహిళల హక్కులు, భద్రత, గౌరవం కోసం ఐద్వా నిరంతర పోరాటాలు సాగించిందని పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు, పనిప్రదేశాల్లో భద్రత, మహిళలు--బాలికలకు పోషణ, ఆరోగ్య రక్షణ వంటి డిమాండ్లు ఉంచారు. మహాసభల విజయానికి గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించి భారీగా మహిళలను సమీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు



**బుగ్గారం, జనవరి 21 (ప్రజాజ్యోతి):** శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా బుగ్గారం మండలంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయుని జీవితం నేటి తరానికి ఆదర్శమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, పద్మశాలి సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచుల ఫోరం చైర్మన్‌గా వంగల లక్ష్మారెడ్డి ఏకగ్రీవం



**తిమ్మాపూర్ జనవరి 21 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్?ండీ కాలనీలోని ప్రజాభవన్ లో బుధవారం గన్నేరువరం మండల ఉప సర్పంచుల ఫోరం చైర్మన్ గా వంగల లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప సర్పంచుల సమావేశంలో గుండ్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ వంగల లక్ష్మారెడ్డిని మండల ఉప సర్పంచుల చైర్మన్ గా ఎన్నుకున్నారు. మండలంలో 11 గ్రామ పంచాయతీలు ఉండగా, మెజార్టీ సంఖ్యలో 10 గ్రామాలకు చెందిన ఉప సర్పంచులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో గుండ్లపల్లి ఉపసర్పంచ్ వి.జ్యోతి, చీమలకుంటపల్లి ఉప సర్పంచ్ జి. ప్రవళిక, పీచుపల్లి ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, గోపాల్ పూర్ ఉపసర్పంచ్ బి. శంకర్, మాదాపూర్ ఉపసర్పంచ్ కే అనిత, యాస్వాడ ఉపసర్పంచ్ జి. భాగ్యలక్ష్మి, చాకలివానిపల్లె ఉప సర్పంచ్ కె.సంపత్, కాసింపేట్ ఉప సర్పంచ్ ఐలయ్య, గుండ్లపల్లి ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, జంగపల్లి ఉప సర్పంచ్ ప్రభాకర్ ఉన్నారు. అనంతరం వీరంతా మర్యాదపూర్వకంగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిశారు. ఈ సందర్భంగా మండల ఉపసర్పంచ్ ల ఫోరం చైర్మన్ వంగల లక్ష్మా రెడ్డితోపాటు ఉప సర్పంచులను ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణసన్మానించారు.

## రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం

**ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి**



**కోనరావుపేట: జనవరి.21(ప్రజా జ్యోతి):** ఆరివ్ ఎలైవ్ అనే కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన పై పోలీస్ డిపార్ట్మెంట్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరివ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున కొనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తతో వ్యవహరించాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రోడ్డు భద్రత నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారూ

## నూతన సర్పంచులకు ఆత్మీయ సన్మానం



**ఎల్లారెడ్డిపేట, జనవరి 21 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వివిధ గ్రామాల సర్పంచులకు ఎంపీడీవో సత్తయ్య చారి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రాజు, మండల విద్యాధికారి కృష్ణాహరి, వివిధ గ్రామాల సర్పంచులు, మహిళా సర్పంచులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపల్ కమిషనర్ బదిలీ

**చొప్పదండి, జనవరి 21 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కే. నాగరాజు బదిలీ అయ్యారు. నాగరాజు రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ కాగా అక్కడ కమిషనర్ గా పనిచేస్తున్న టీ.మనోహర్ చొప్పదండి కి బదిలీ అయ్యారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు రాగంపేట విద్యార్థిని ఎంపిక

**చొప్పదండి, జనవరి 21 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఉడుత రిత్విక తెలంగాణ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్?కుమార్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు ఈ నెల 22 నుంచి 24 వరకు మహబూబాబాద్ జిల్లా దోర్నకల్?లో జరగనున్నాయని, 14 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో రిత్విక పాల్గొంటుందని చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రిత్వికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ




**కోనరావుపేట: జనవరి.21(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో అనారోగ్య కారణాలచే ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న 8 మంది లబ్ధిదారులకు మూడు లక్షల 55 వేల ఐదు వందల రూపాయల చెక్కులను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు అలాగే ఒకరికి కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పాల నాగభూషణం వార్డు సభ్యులు సూర ప్రశాంత్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొమ్మెన భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## సనుగుల పాఠశాలను సందర్శించిన జిల్లా ప్యానెల్ టీమ్

**వేములవాడ, జనవరి 21:** చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా ప్యానెల్ టీమ్ సందర్శించింది. అన్ని త ర గ త ు ల న ు పరిశీలించి విద్యార్థుల కనీస అభ్యసన స్థాయిలను పరీక్షించగా, పాఠశాల మౌళిక వసతులను కూడా సమీక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు భోదనోపకరణాలు, వర్క్‌షీట్లను వినియోగిస్తూ పాఠాలు బోధిస్తున్నారని, ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నారని గుర్తించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు రీమేడియల్ పరీక్షలు తీస్తున్నట్లు, లెస్సన్ ప్లాన్ మరియు హ్యాండ్?బుక్ వినియోగిస్తూ ప్రత్యక్ష బోధనజరుగుతున్నట్లుప్యానెల్ సభ్యులు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మరియు ఉపాధ్యాయులను ఎం ఎన్ ఓ జలందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి లు కనుకయ్య, స్వరాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు మేకల పద్మ, నాతరి నాగమణి, చింతల హరిప్మ, నవ్యలు పాల్గొన్నారు.



## మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

**చొప్పదండి, జనవరి 21 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సోషల్ టీచర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో మండల స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు.మండల విద్యాధికారి మోహన్,రుక్మాపూర్ కాంప్లెక్స్ హెచ్ ఎం విద్యాసాగర్ రావు ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు.జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన డి. ప్రియదర్శినీ,( జెడ్పిహెచ?స్, రాగంపేట )ప్రథమ,కె.శ్రీచరణ్ (జెడ్పిహెచ?స్, రుక్మాపూర్) ద్వితీయ,ఏ.రిషి( జెడ్పి హెచ్ ఎస్, గుమ్మలాపూర్) తృతీయ, ఏ.గౌతం( టిజీ మోడల్ స్కూల్ )ప్రథమ,ఏ.సాయి స్నేహిత (టిజి మోడల్ స్కూల్) ద్వితీయ విజేతలకు అప్రిసియేషన్ సర్టిఫికెట్ లు ఎంఈఓ మోహన్,హెచ?ం విద్యాసాగర్ రావు అందించారు. కార్యక్రమంలో సోషల్ ఫోరం బాధ్యులు ముల్కల కుమార్,గోరంటాల పుష్పలత,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రంగోజు శ్రీనివాస్,లక్ష్మణ్ కుమార్,సముద్రాల అంజయ్య,కోట సమ్మయ్య,సిహెచ్ కనకయ్య,ఏ.రమేష్,ఏ.సావిత్రి,అస్మా,పిడి కృష్ణ పాల్గొన్నారు.



## శాతవాహన ఫార్మసీ విభాగాధిపతిగా డా. క్రాంతిరాజు

**కరీంనగర్ టౌన్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయం లోయర్ మానేరు డ్యాం పక్కన ఉన్న బి ఫార్మసీ కళాశాల విభాగాధిపతిగా డా. క్రాంతిరాజుకు ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.డా. క్రాంతిరాజు 2013 నుండి ఫార్మసీ విభాగంలో పనిచేస్తూ మూడు పేటెంట్లునమోదుచేసారు,16జాతీయ-అంతర్జాతీయ పరిశోధన పత్రాలను సమర్పించారు, ఆల్ ఇండియా ఫార్మసీ టీచర్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఫార్మసీ కళాశాల బాలల వసతిగృహ వార్డెన్‌గా కూడా పనిచేస్తున్నారు.



## పెద్దపల్లిలో లింగ నిర్ధారణ పై కఠిన చర్యలు

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 21 (ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను పూర్తిగా అరికట్టడానికి కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా వైద్యారోగ్య అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ అధ్యక్షతన మంగళవారండీఎంహెచ్‌వో కార్యాలయంలో పి.సి.పి.ఎన్.డి.టి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది.జిల్లాలో 33 స్కానింగ్ కేంద్రాలు నమోదు కాగా, వాటిలో రెండు ప్రస్తుతం పనిచేయడం లేదు. ప్రతి నెల 8--10 కేంద్రాల తనిఖీలు నిర్వహిస్తూ, అన్ని కేంద్రాల పర్యవేక్షణ కఠినంగా కొనసాగుతున్నట్లు డీఎంహెచ్‌వో తెలిపారు.జిల్లాలో 1000 మగ పిల్లలకు 934 ఆడ పిల్లలు మాత్రమే ఉండటం ఆందోళన కలిగిస్తున్నదని,ఈ తారతమ్యాన్ని తగ్గించేందుకు సమాజం ముందుకు రావాలని, "ఆడ పిల్ల పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదివిద్దాం" అని డీఎంహెచ్‌వో పిలుపునిచ్చారు.పి.సి.పి.ఎన్.డి.టి చట్టం (1994) ప్రకారం, గర్భస్థ శిశువు లింగం వెల్లడించడం నేరం. లింగ నిర్ధారణ చేసిన లేదా చేయమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10వేల జరిమానా విధించబడుతుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రణీత్ పిల్లల హాస్పిటల్, ప్రైమ్



డయాగ్నొస్టిక్ సెంటర్, నిత్య డయాగ్నొస్టిక్ సెంటర్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులు, సిబ్బంది అర్హతలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్--2010నిబంధనలు పరిశీలించారు.ఈసమావేశంలోడా. వాణిశ్రీ, డా. బి. శ్రీరాములు, డా. రవి, డా. శ్రీ నయన, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రాకేష్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు ఆలేటి స్వప్న, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటిద్దాం...ప్రతి ప్రమాదాన్ని నివారిద్దాం

### సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి

**సుల్తానాబాద్, జనవరి 21: (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ - అలైవ్" కార్యక్రమంలో భాగంగా ఆరో రోజున పోలీస్ స్టేషన్లో పాత్రికేయుల సమావేశంలో సీఐ సుబ్బారెడ్డి మాట్లాడారు.ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించి తమ గమ్యాన్ని చేరుకోవడం ద్వారా విలువైన మానవ ప్రాణాలను కాపాడుకోవడమే "అరైవ్ - అలైవ్" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని సీఐ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ద్విచక్ర వాహనదారులు ప్రతి ప్రయాణంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్?బెల్ట్ వినియోగాన్ని నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్,




మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఒక్క వ్యక్తి ప్రాణమే కాకుండా, ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అనేది ఒక్క పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారం ఉంటేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సీఐ సుబ్బారెడ్డి తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, తమ కుటుంబాల భద్రతతో పాటు సమాజ భద్రతకు కూడా తోడ్పడాలని ఆయన వాహనదారులను కోరారు. రోడ్డు నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గి, సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు చంద్రకుమార్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## పల్లె దవాఖానను సందర్శించిన సర్పంచ్ ఉప సర్పంచ్

**కొనరావుపేట: జనవరి.21(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని పల్లె దవాఖానను సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్ సందర్శించారు ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై వైద్యులను సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు రోగులకు అవసరమైన మందులు సమృద్ధిగా ఉండేలా చూడాలని శుభ్రత సౌకర్యాల



విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు అలాగే పిల్లలకు టీకాలు ఇప్పించారు ఈ కార్యక్రమంలో డా: వేణుమాధవ్ హెల్త్ అసిస్టెంట్ సవాయిలాల్ ఏఎనం ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మూఢ నమ్మకాల పై అవగాహన సదస్సు

**తిమ్మాపూర్ జనవరి 21( ప్రజాజ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మన్నేంపల్లి అలాగే మల్లాపూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న వారంరోజుల ఎన్ ఎస్ ఎస్ క్యాంప్ లో భాగంగా ఐదవ రోజు మానవహారం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వాలంటీర్లు అందరూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మూఢ నమ్మకాల పై అవగాహన కలగాలి అలాగే పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాతవాహన యూనివర్సిటీ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ విజయ్ కుమార్ సార్, విజయ్ కుమార్,తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్,జనగామ నరసింహ,భూమేష్,గవ్వ వంశీధర్ రెడ్డి,అజయ్ పటేల్,సతీష్ రెడ్డి, సముద్రాల ఓంకార్, డా. విజయ రఘు రామరాజు, మోహన్ రావు ,కిషోర్,అమీర్, కరీంనగర్ డిపిఒ జగదీశ్వర్, సుధగోని శ్రావణ్ కుమార్ గారు, తిమ్మాపూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పొన్నం సునిత అనిల్ గౌడ్, ఉపసర్పంచ్ ,వార్డ్ మెంబర్, పంచాయతీ కార్యదర్శి, వాగేశ్వరి కళాశాల అధ్యాపకులు సత్యనారాయణ, శిరీష,సరిత రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ చెన్నమల్ల చైతన్య,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సింగరేణి టెండర్ దోపిడీపై సిబిఐ దర్యాప్తుకు డిమాండ్

**గోదావరిఖని, జనవరి 21( ప్రజాజ్యోతి):** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బుధవారం సింగరేణి జీఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, టెండర్లలో జరిగిన దోపిడీపై సి బి ఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూసింగరేణి రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముకగా నిలిచినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం దానిని అన్యాయంగా మార్చిందని ఆక్షేపించారు. కొత్త సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ విధానం ద్వారా ఒరిస్సా నైనీ బ్లాక్ గనులు, సింగరేణిని దోచుకునే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో డీజిల్ బల్క్ సరఫరా చేసేది ప్రభుత్వం, ఇప్పుడు కాంట్రాక్టర్లకే కేటాయించడం ద్వారా దోపిడీ జరుగుతోందని ఆరోపించారు.వీరు కేంద్ర బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి ఎందుకు స్పందించలేదని, సంబంధిత అధికారులను, కాంగ్రెస్ పెద్దలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో టీబీజీకెఎస్ రాష్ట్ర నాయకులు మాదాసి రామమూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్, నడిపల్లి అభిషేక్ రావు, చెల్పూరి సతీష్, పొలాడి శ్రీనివాసరావు, మోదం పల్లి రాజేశం, వాసర్ల జోసెఫ్, కవిత సరోజన, తోట వేణు, చిరంజీవి, నూతి తిరుపతి, తోకల రమేష్, జనగాం మల్లేష్, ఉపులేటి తిరుపతి, మీస రాజు, మురళీకృష్ణ రాజు, ఆరిఫ్, కొప్పుల శ్రీనివాస్, రవీందర్, కరట రాములు, దేవేందర్ మల్లారెడ్డి, వేణు ప్రసాద్, కుమార్ సుకుమార్, శ్రీకాంత్ ప్రసాద్, ఎండి మజార్, మధు, సందీప్, వేణు సుకుమార్ పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ రగ్బీ పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థి వికాస్ ఎంపిక

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 21 (ప్రజాజ్యోతి):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి వికాస్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.తేదీ 6 నవంబర్ 2025న కరీంనగర్?లోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో వికాస్ ప్రతిభతో ఆకట్టుకుని అండర్--14 విభాగంలో రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తగరం తిరుపతి తెలిపారు.రాష్ట్ర స్థాయి అండర్--14 రగ్బీ పోటీలు ఈ నెల 22 నుంచి 24 వరకు మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జరగనున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హాకీమ్ ఖాన్ విద్యార్థి వికాస్‌ను అభినందించి, రాష్ట్ర స్థాయిలోనూ మెరుగైన ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు.




# విద్యార్థులు సామాజిక సేవలో ముందుండాలి

**హుజూరాబాద్ జనవరి21, ప్రజా జ్యోతి :** విద్యార్థులు సామాజిక సేవలో ముందుండాలని సునీత అన్నారు. మండలంలోని శాలపల్లి-ఇందిరానగర్ గ్రామంలో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల లోని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో చేపట్టిన 7 రోజుల ప్రత్యేక శిబిరము కార్యక్రమమును ఎంపీడీవో సునిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలో రాణించాలన్నారు. శ్రమదానం అలవర్చుకోవాలని, వ్యక్తిత్వ వికాసం, వాక్చాతుర్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిరణ్, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదేలు కుమార్, ఎనఎస్ ఆఫీసర్స్ డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవిందర్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం, అధ్యాపకులు డాక్టర్ మాధవి, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మమత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మార్కండేయ జయంతి



**ఎల్లారెడ్డిపేట, జనవరి 21 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలోని మార్కండేయ దేవాలయంలో ఘనంగా మార్కండేయ జయంతి పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మొదలైన సమ్మక్క-సారలమ్మ జాతర సందడి

**తిమ్మాపూర్ జనవరి 21 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా గ్రామాలలో ఎక్కడ చూసినా సమ్మక్క సారక్క జాతర సందడి ప్రజలలో కనిపించింది. ప్రజలు కిరాణా షాపుల వద్ద సమ్మక్క సారలమ్మకు మొక్కుబడిగా సమర్పించేటువంటి బంగారం(బెల్లం )ను వరుసగా నిలబడి ప్రజలు తరాజులో కూర్చొని తమ ఎత్తు బంగారం చెల్లించుటకు సందడిగా కనిపించారు. మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలోని తిమ్మాపూర్ మండల రిపోర్టర్ కొంపెల్లి శాంతి కుమార్ వారి కుటుంబంతో కలిసి అమ్మ వాళ్లకు చెల్లించేటువంటి బంగారంను ఎత్తు బంగారం ను జోకించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంపల్లి రాజయ్య యశోద కొంపెల్లి శాంతి కుమార్ హిమజ, శ్రీగీత, తన్వి, బండెల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# మాసం గణేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**కరీంనగర్ టౌన్,జనవరి 21( ప్రజాజ్యోతి):** 39వ డివిజన్ బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో వరసిద్ధి కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి గుడి దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.మెడికవర్ హాస్పిటల్, వాసన్ ఐ కేర్ సహకారంతో జరిగిన శిబిరంలో స్థానిక ప్రజలకు బరువు, బీపీ, జి ఆర్ బి ఎస్, ఈసీజీ, 2డి ఈకో, ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన మందులు ఉచితంగా అందించారు. ప్రజలు ఎక్కువగా తరలివచ్చి వైద్య సేవల నుండి లబ్ది పొందారు.ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సునీల్ రావు హాజరయ్యారు. కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువ వైద్యురాలి అకాల మృతి

**ఎల్లారెడ్డిపేట, జనవరి 21( ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన పాస్టర్ ప్రేమ్ కుమార్ కుమార్తె, యువ వైద్యురాలు డాక్టర్ రోజ్లిన్ బుధవారం మధ్యాహ్నం రెండోసారి వచ్చిన తీవ్ర గుండెపోటుతో కన్నుమూశారు. గత నెల రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి అకస్మాత్తుగా విషమించి తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.డాక్టర్ రోజ్లిన్ అకాల మరణంతో ఎల్లారెడ్డిపేటతో పాటు ఆమె అత్తగారిల్లు రాజన్నపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. కూతురిని కోల్పోయిన తల్లిదండ్రులు, భర్త సాయిరాం బాబా, అత్తమామలు తీవ్ర శోకంలో మునిగిపోయారు. సేవాభావంతో వైద్య వృత్తిని ఎంచుకున్న డాక్టర్ రోజ్లిన్ మృతి తీరని లోటని స్థానికులు ని



# గీతా మందిరంలో మూడో రోజు వార్షికోత్సవ వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, జనవరి 21: (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని శ్రీ గీతా మందిరంలో మూడో రోజు వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత పూజతో ప్రారంభమై రుద్రాభిషేకం, చండి హోమం, సుదర్శన హోమం, శివ--పార్వతి కళ్యాణం, అనంతరం తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాలను బ్రహ్మశ్రీ లక్ష్మారెడ్డి, రాచర్ల రఘురాం శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. హోమంలో పాల్గొన్న భక్తులకు భగవద్గీత పుస్తకాలను బహూకరించారు.

# టీపీటీఎఫ్ ఉపాధ్యాయ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎల్లారెడ్డిపేట, జనవరి 21 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో బుధవారం సాయంత్రం టీపీటీఎఫ్ ఉపాధ్యాయ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణ హరి, టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు కదిరి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో బూతు నిర్మాణ అభియాన్ కార్యక్రమం

**కోనరావుపేట: జనవరి.21(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం ధర్మారం శ్రీనివాస కళ్యాణమండపం లో భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో బూత్ నిర్మాణ అభియాన్ కార్యాల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని అన్నారు అలాగే బూత్ ల బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు



# భక్తిశ్రద్ధలతో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**ముస్తాబాద్, జనవరి 21( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షుడు గూడూరు భరత్, అధ్యక్షుడు తడక బాలకిషన్, ఉపాధ్యక్షుడు గౌడ కృష్ణ హరి, బిట్ల దేవానందం, తడక ప్రభాకర్?తో పాటు సంఘ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# సాంఘిక శాస్త్ర ఫోరం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

## జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**ధర్మారం,జనవరి21(ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వివిధ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మండల విద్యాధికారి పి.ప్రభాకర్ పర్యవేక్షణలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.మండల స్థాయిలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు.జిల్లా పరిషత్ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం ఇ.జోషిత(నంది మేడారం),ద్వితీయ స్థానం బి. మనస్విని(పత్తిపాక),పి. జశ్విత (నంది మేడారం), తృతీయ స్థానం ఎన్.శ్రీ వర్షిత (పత్తిపాక),కె అలేఖ్య (కొత్తూరు),టిఎస?ఎస్,కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం యు.అలేఖ్య (నంది మేడారం) రెసిడెన్షియల్,ద్వితీయ స్థానం ఓ.సంజన (టిఎస?ఎస్) ధర్మారం,తృతీయ స్థానం బి. మనిశ్రీరామ్ (టిఎస?ఎస్) ధర్మారం గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని ఎంఈఓ,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఏ.శీల అందజేసి, అభినందించారు.మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేయుచున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## - నాగార్జున డెయిరీ ఎండి పుల్లూరి ప్రభాకర్ రావు

**హుజురాబాద్, జనవరి 21, ప్రజా జ్యోతి :** క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని నాగార్జున డెయిరి ఎండి పుల్లూరి ప్రభాకర్ రావు అన్నారు. బుధవారం స్థానిక హైస్కూల్ మైదానంలో డెయిరి పనిచేసే సిబ్బందికి ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిత్యం ఉద్యోగరీత్యా పడే ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించేందుకు క్రీడలు దోహదపడతాయని అన్నారు. క్రీడల వల్ల నిబద్ధత తోపాటు, జట్టుగా ఎలా పనిచేయాలని విషయాలను నేర్చుకోవచ్చని అన్నారు. ఈ ఆటల పోటీలో భాగంగా క్రికెట్, రన్నింగ్, షార్ట్ పుట్, టగ్ ఆఫ్ వార్, మహిళా సిబ్బందికి ముగ్గుల పోటీలు, చెంచా పరుగు, సూదిలో దారం, మ్యూజికల్ చైర్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టీఆర?ఎస్ పార్టీ నాయకులు వర్దినేని రవీందర్ రావు, డెయిరీ డైరెక్టర్ గణేష్ రావు, సీఈవో కృష్ణ ప్రసాద్, ఏటీఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయి

## - మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు -ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్



**ధర్మారంజనవరి(21 ప్రజాజ్యోతి న్యూస్):** వాహనాల సంఖ్యతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా అధికమవుతున్న నేపథ్యంలో,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అత్యంత అవసరమని ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ ఉపయోగించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం,రాంగ్‌రూట్ ప్రయాణం వంటి తప్పిదాల వల్ల ప్రాణాపాయంపొంచిఉంటుందనిహెచ్చరించారు.మొబైల్‌ఫోన్‌ఉపయోగిస్తూవాహనంనడపకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడపవద్దని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నలుపుతూ పట్టుబడితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామన్నారు.ముఖ్యంగా విద్యార్థులు, యువత ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గడమే కాకుండా, రహదారులపై క్రమశిక్షణ నెలకొంటుందని తెలిపారు.రోడ్డు భద్రతలో భాగస్వాములై,సురక్షిత ప్రయాణానికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కోట విద్యార్థి కే. వినయ్‌కు నావికాదళంలో లెఫ్టినెంట్ ఉద్యోగం



**కరీంనగర్ టౌన్, జనవరి 21( ప్రజాజ్యోతి):** కరీంనగర్?లోని కోట జూనియర్ కళాశాలల ఇంటర్ విద్యార్థి కే. వినయ్ భారత నావికాదళంలో లెఫ్టినెంట్ ఉద్యోగానికి ఎంపిక కావడం గర్వకారణమని కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 336 పోస్టులు భర్తీ చేయగా, తెలంగాణ నుంచి ఒక్కరికే అవకాశం దక్కడం విశేషమన్నారు. ఈ సందర్భంగా కోట విద్యాసంస్థల్లో నిర్వహించిన అభినందన సభలో వినయ్?ను సత్కరించారు. వినయ్ విజయం జిల్లా, రాష్ట్రానికి గర్వకారణమని డాక్టర్ అంజిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. తన విజయానికి తల్లిదండ్రులు, గురువులు, కోట సంస్థ అందించిన శిక్షణే కారణమని వినయ్ తెలిపారు.

# ప్రతిభ గల రెడ్డి విద్యార్థులకు అండగా 'రెడ్డి కలం' మాసపత్రిక



**కరీంనగర్ టౌన్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** ప్రతిభ గల రెడ్డి విద్యార్థులకు 'రెడ్డి కలం' మాసపత్రిక అండగా నిలుస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బుధవారం రెడ్డి కలం మాసపత్రిక 2026 క్యాలెండర్?ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రెడ్డిలను ఐక్యపరచడంలో, సంక్షేమ సంఘానికి సంబంధించిన వార్తలను ప్రచురిస్తూ చైతన్యాన్ని పెంపొందించడంలో ఈ పత్రిక కీలక పాత్ర పోషిస్తోందన్నారు. 12 సంవత్సరాలుగా పత్రికను నిర్విరామంగా నిర్వహిస్తున్న ఎడిటర్ చింతి రెడ్డి లక్ష్మీ కళా కొండల్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్ర మంలో రెడ్డి సంఘం నాయ కులు,ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతిమ ఆసుపత్రి బస్సు ప్రారంభించిన సర్పంచ్ తుల మనోహర్రావు

**కాల్వ శ్రీరాంపూర్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామంలో ప్రతిమ ఆసుపత్రి రోగుల కోసం ఏర్పాటు చేసిన బస్సును సర్పంచ్ తుల వ ం నో వ ా ్రా వ్ బ ం ధ్ వా ర ం టె ం కా య్ ం కొ ట్టి ప్రారంభించారు. గ్రామంలోని రోగులు ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సేవ అందించిన ప్రతిమ ఆసుపత్రి నిర్వాహకులకు గ్రామ పాలకవర్గం, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల రూరల్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణకు, కమ్యూనిటీ భద్రతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, బాలపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్ రెడ్డి రత్న, గుంటీ రవి, పోరండ్ల సర్పంచ్, ఉప సర్పంచ్ నక్క హరీష్, మల్లేశం గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గంగారెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి, కడ మహేష్, సత్యనారాయణ, కొండ




శ్రీనివాస్, నారాయణ, తోట గంగరాజం, శశి కుమార్, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఐదు లక్షల ఎలసి అందజేసిన మంత్రి అడ్లూరి

**ఎండపల్లి, జనవరి 21 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన జల్లెల్ల కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితిని తెలిసి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి, మెరుగైన వైద్యం కోసం బాధిత కుటుంబానికి 5లక్షలఎల?సి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ప్రజలకు ఏ కష్టం వచ్చినా సహాయం అందిస్తుందని. బాధిత కుటుంబ సభ్యులు, నాయకులు మంత్రి సహాయానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశం

**కరీంనగర్, జనవరి 21( ప్రజాజ్యోతి):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలులో అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాంతిభద్రతలు, పెండింగ్ కేసుల పురోగతి, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, ట్రాఫిక్ భద్రత, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని, పోలీస్ స్టేషన్ పరిధులను క్లస్టర్లుగా విభజించి, వార్డుల వారీగా సిబ్బందిని నియమించాలని సీపీ ఆదేశించారు. పాత పెండింగ్ కేసులు, మహిళలు, పోక్సో కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదులు, డ్రగ్స్ నియంత్రణ, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# రోడ్డు నిబంధనలను పాటిస్తే

**ప్రాణాపాయాలు జరగవు.ఎస్సై సులువ వెంకటేష్.**



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 21 (ప్రజా జ్యోతి):** రోడ్డు నిబంధనలను పాటిస్తే. రోడ్డు ప్రమాదాలు జరగవని ఎస్సై సులువ.వెంకటేష్ వాహనదారులకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .అంబేద్కర్ విగ్రహం సమీపంలో. బుధవారం రోజున. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్. సంపత్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం



**కొడిమ్యాల,జనవరి 21,(ప్రజాజ్యోతి):** మండలం పూడూర్ గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ యువకులు సర్పంచ్ కడారి మల్లేశం,ఉపసర్పంచ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవ్వం మధు,ఎగుర్ల నరేష్,మాణిక్యం ప్రసూన్ గౌడ్,గడ్డమీది భరత్,ఎగుర్ల జగదీష్,షాబుద్దిన్,రాజు,హేమంత్,మహేష్ పాల్గొన్నారు.

# గృహజ్యోతి ప్రొసీడింగ్స్ పంపిణీ

**కొడిమ్యాల,జనవరి 21,(ప్రజాజ్యోతి):** మండలం గంగారంతండాలో బుధవారం గృహజ్యోతి పథకానికి అర్హులైన లబ్ధిదారులకు విద్యుత్ శాఖ అధికారులు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ నాయక్,లైన్మెన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**మేడిపల్లి జనవరి 21 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రం తోపాటు, కొండాపూర్ గ్రామంలో మహర్షి భక్త మార్కండేయ జయంతి వేదికలు ఘనంగా నిర్వహించారు. శివలింగానికి, స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.పురాణాల్లో అత్యంత ప్రాధాన్యత కల్గిన ప్రజలు ఇష్టంగా చెప్పుకునే కథల్లో అగ్రభాగన నిలిచే మార్కండేయుని జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుటుంబాలతో సహా స్వామివారికి అభిషేకం నిర్వ హించి అన్నప్రసాదలను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మట్లాడుతూ వజ్రలింగం లక్ష్మిపతి



మార్కండేయుడు శివరాదానతో మృత్యువును జయించిన చిరంజీవుడన్నారు. శుక్లపక్షచతుర్థి తిథిలో వచ్చిన జయంతికి అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో కుందారపు జలంధర్, అనుమల్ల విలాస్, చేపూరి నాగరాజు, గోస్కి మధు, అనుమల్ల బుచ్చన్న, ఇట్టే గణేష్, కమలాకర్, శంకర్, కుందెన సత్యనారాయణ,రవి, సాగర్మ్యాకల రాజేశం, కిషోర్,మాస్టర్ గణేష్, వడ్లగట్ల గణేష్ బండారి మహేష్, లతో పాటు కులబందవులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### సీపీ అంబర్ కిషోర్ ఝా సూచనలు

**పెద్దపల్లి, జనవరి 21( ప్రజాజ్యోతి)** వాహనదారులు హెల్మెట్ ధరిస్తూ, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, సురక్షితంగా ప్రయాణిస్తూ,రోడ్డు ప్రమాద నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా "అరైవ్--అలైవ్" కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో వ్యక్తిగత నిర్లక్ష్యం ప్రధాన కారణం. పట్టణాలు-గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి, ప్రమాద ప్రాంతాలను పరిశీలిస్తూ చర్యలు తీసుస్తున్నామని, రోడ్డు భద్రత కోసం ఇంజనీరింగ్, అవగాహన,




కఠిన అమలు విధానాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారులు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 21( ప్రజాజ్యోతి)** రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్?లో డీ.డబ్ల్యు.ఎస్.ఎం పై సమీక్ష సమావేశంలో, గ్రామాల్లో లీకేజీలు, పంపుసెట్ల మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని, సరఫరా పటిష్టం చేయాలని తెలిపారు.ఫిబ్రవరి 1 నుంచి 20 రోజుల ప్రత్యేక డ్రైవ్ ద్వారా గ్రామాల్లో త్రాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డీఆర్డీఓ కాళిందిని, మిషన్ భగీరథ ఈఈ గంగాధర శ్రీనివాస్,



పూర్ణచందర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 21 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలోనిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు. బుధవారం రోజున ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరెల్లి రమేష్ .మాజీ సర్పంచ్ అయిత శ్రీనివాస్ .మాజీ ఎంపీటీసీ సుంకరమల్లారెడ్డి ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. జాతర కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడిగా బాలే శివప్రసాద్ సేవలు వెలకట్టలేనివి

### రాష్ట్ర మాజీ ఐడిసి చైర్మన్ ఈద



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 21 (ప్రజాజ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లె గ్రామానికి చెందిన. సూర్య దినపత్రిక విలేఖరి బాలే శివప్రసాద్ .ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని రాష్ట్ర మాజీ ఐడిసి చైర్మన్. ఈద శంకర్ రెడ్డి బుధవారం రోజున పరామర్శించి .సంతాపం వెలుగు చారు. ఈ కార్యక్రమంలో ముస్కు శ్రీనివాస్. కూససతీష్. ఆవుల శ్రీనివాస్. గొడుగు సంపత్. చీర ఓదేలు. మూసుకు తిరుపతి. తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం కార్యక్రమం



**కొడిమ్యాల,జనవరి 21,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-5లో బుధవారం సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి,వార్డు మెంబర్ రాపర్తి నర్సింగరావు చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

# కాచారం గ్రామానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు

**మేడిపల్లి జనవరి 21 (ప్రజాజ్యోతి):** మండలంలోని కాచారం గ్రామానికి 2 కోట్ల 90 లక్షలతో సబ్ స్టేషన్ మంజూరు చేస్తూప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి తొగత కొన్ని రోజులుగా కాచారం రైతులు గ్రామస్తులు ఎదురు చూస్తున్న సబ్ స్టేషన్ మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు వల్ల రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని తెలిపారు..ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు ధన్యవాదాలు తెలిపారు..



NORTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED
CORPORATE OFFICE : WARANGAL

ABSTRACT

TGNPDCL/WGL – Proposal for erection of 33/11KV Substation at **Kacharam (V)** in Medipally (M) of Metpally Division of Operation Circle Jagitial - Administrative Approval and Technical Sanction under T&D – Orders issued.

N.O.O (CE/Projects) Ms.No.35 Dt.21.01.2026.

Read the following: -

(1) N.O.O. Cs Ms.No.461, Dt: 07.01.2013.

ORDER:

1. It is reported from the field that the consumers of Kacharam are getting more number of interruptions due to lengthy loaded feeders because of increasing in loads, day to day demand and loads are increasing day by day.
2. In view of the above, it is proposed for erection of 33/11KV Substation at **Kacharam (V)** in Medipally (M) of Metpally Division of Operation Circle Jagitial with a provision of 1x5.0MVA Power transformer and **4 nos.** 11KV feeders namely Kacharam, Town, Kacharam AGL-I, Kacharam AGL-II, Vilayathabad feeders.
3. After careful consideration, TGNPDCL accords administrative approval and technical Sanction for the above proposal for erection of 33/11KV Substation at **Kacharam (V)** in Medipally (M) of Metpally Division of Operation Circle Jagitial for an amount of **Rs.2,90,36,000/-** (Rupees Two Crores Ninety Lakhs Thirty Six Thousand only).
4. The proposal envisages the following:

| Sl. No. | Name of the proposed 33/11KV Substation | Mandal | Constituency/ Division/ Circle/ District | Sub station (Nos.) | Proposed 33KV line (KM) | Proposed 11 KV line (KM) | Switch yard and civil (Rs. In Lakhs) | 33KV line (Rs. in Lakhs) | 11KV line (Rs. in Lakhs) | Cost of the Substation (Rs.in Lakhs) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | **Kacharam** | Medipally | Vemulawada/ Metpally/ Jagitial/ Jagitial | 1 | 5.50 | 5.00 | 208.00 | 50.71 | 31.65 | 290.36 |
| | | | | | | | | | **Total** | **290.36** |

Contd.

# టీజీఎల్ఏ క్యాలెండర్ ఆవిష్కరణ



**బీర్ పూర్, జనవరి 21 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ - 711, జగిత్యాల జిల్లా శాఖకు సంబంధించిన 2026 నూతన క్యాలెండర్ను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు.కళాశాల ప్రిన్సిపాల్ రామక్రిష్ణ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ మెండు సతీష్ మాట్లాడుతూ.. అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి అసోసియేషన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.